535) శుద్ధవసంతం

ప॥ పనిగొనువారలభాగ్యమిది। వెనకముందరికి వివేక మొకటే॥

చ॥ బలు పుణ్యములకు బాపములకు గురి। కలియుగ మొకటే కలది।
చెలగి సేయుటకు సేయించుటకును। తలపూ నొకటే తనలోగలది॥

చ॥ మోదపు భోగము మోక్షమునకు గురి। యీదేహ మొకటే యెత్తినది।
గోదిలి కడుగుంగుటకు నెక్కుటకు। యీదెస విజ్ఞానమిదియే కలది॥

చ॥ ఆర్మిలిదుఃఖము నతిసుఖములకు గురి। కర్మం బొకటే కలది।
కూర్మి శ్రీవేంకటగురుదైవము గను-। ధర్మమున కతనిదాస్యమే కలది॥